క్లుప్తంగా

కుష్ఠు నిర్మూలనకు కృషి చేయాలి



అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

మల్యాల: ఆరోగ్య సిబ్బంది కుష్ఠు వ్యాధిగ్రస్తులను సకాలంలో గుర్తించి, వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని మల్యాల మండల వైద్యురాలు మౌనిక అన్నారు.మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం కుష్ఠువ్యాధి గుర్తింపుపై ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యురాలు మౌనిక మాట్లాడుతూ ఈ నెల 16 నుండి 31 వరకు ఇంటింటి సర్వే చేపట్టి, కుష్ఠువ్యాధిగ్రస్తులను గుర్తించాలన్నారు. స్పర్శజ్ఞానం లేని ఎరుపు రంగు, రాగి రంగు మచ్చలు ఉన్నా వారికి కుష్ఠువ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, చికిత్స చేయడం కోసం సర్వే నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైద్యురాలు మౌనిక, డీపీఎంవో దేవుసింగ్, హెచ్ఈవో రమేశ్, సూపర్‌వైజర్ సునంద, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కౌన్సిలర్‌కు సేవా పురస్కారం



పురస్కారం అందుకుంటున్న కౌన్సిలర్

జగిత్యాల: పట్టణంలోని 35వ వార్డుకు చెందిన అనుమల్ల జయశ్రీకి మదర్ థెరిస్సా సేవా పురస్కారం లభించింది. జయశ్రీ రెండుసార్లు ఇండిపెండెంట్ కౌన్సిలర్‌గా గెలిచి ప్రజల పక్షాన పోరాడుతూ సమస్యల పరిష్కారంలో ముందంజలో ఉంటున్నారు. గుర్తించిన మదర్ థెరిస్సా సేవ సమితి ఆధ్వర్యంలో జయశ్రీకి మదర్ థెరిస్సా 17వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ సేవా రత్న పురస్కారం ప్రకటించారు. శుక్రవారం హైదరాబాద్ దేవులపల్లి రామానుజరావు కళామందిర్‌లో అందుకున్నారు. జయశ్రీకి పురస్కారం రావడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

కాఫీ తోటలు పరిశీలించిన ప్రజాప్రతినిధులు



కాఫీ తోటలో ఎంపీపీ, ఎంపీటీసీలు

ఇబ్రహీంపట్నం: విహారయాత్రలో భాగంగా ఆంధ్రప్రదేశ్ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అనంతగిరి మండలంలో శుక్రవారం ఎంపీపీ జాజాల భీమేశ్వరితో పాటు ఎంపీటీసీలు కాఫీ తోటలు, మిరియాల పంటలను పరిశీలించారు. అక్కడి రైతులతో కాఫీ, మిరియాల పంటలు ఏ విధంగా పండిస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఎలేటి చిన్నారెడ్డి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రాజ్యాధికారంతోనే సమస్యలు పరిష్కారం



మాట్లాడుతున్న యాదవ సంం నాయకులు

రాయికల్: రాజ్యాధికారంతోనే యాదవుల సమస్యలు పరిష్కారమవుతాయని యాదవ సంఘం మండల అధ్యక్షుడు వాసరి రవియాదవ్ అన్నారు. శుక్రవారం రాయికల్‌లో ఏర్పాటు చేసిన యాదవ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభా ప్రకారం యాదవులకు అన్ని రాజకీయ పార్టీలు 22 ఎమ్మెల్యేలు, మూడు ఎంపీ సీట్లు కేటాయించాలని, అలాగే గొర్రెల పంపిణీ చేపట్టడంలో భాగంగా నగదు బదిలీ పథకాన్ని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజేశ్‌యాదవ్, నాయకులు రాజలింగం, బర్కం మల్లేశ్, దండిగ రాజేశం, రెబ్బాస్ మల్లయ్య, గంగుల శ్రీనివాస్, గడ్డం మల్లారెడ్డి పాల్గొన్నారు.

కుర్చీలు వితరణ

మల్యాల: మండల కేంద్రంలోని బీసీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు 16 వ వార్డు సభ్యుడు మిట్టపల్లి దశరథం 20 కుర్చీలు అందజేశారు.ఈ సందర్భంగా దశరథంకు పిల్లలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజశ్రీ, అంగన్‌వాడీ టీచర్ స్వప్న, రఘుబాబు, రాజు, రమేశ్, అర్జున్, దాదా సాహేబ్ పాల్గొన్నారు.

సమీకృత మార్కెట్‌తో రైతులకు లాభం

• ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల సమీకృత మార్కెట్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, నాయకులు

జగిత్యాలఅగ్రికల్చర్: జిల్లా కేంద్రంలో రూ.4.5 కోట్ల నిధులతో సమీకృత మార్కెట్ నిర్మాణంతో రైతులు, వినియోగదారులకు లాభం ఉంటుందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. వ్యవసాయ మార్కెట్‌లో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్‌ను ఇంజనీరింగ్, మార్కెటింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూరగాయలతో పాటు, చేపల మార్కెట్, మటన్ మార్కెట్, పండ్ల మార్కెట్, అన్ని రకాల సదుపాయాలు సమీకృత మార్కెట్‌లో ఉంటాయని తెలిపారు. రైతులు నేరుగా సమీకృత మార్కెట్‌కు సరుకులు తీసుకువచ్చి మద్దతు ధర పొందవచ్చన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సమిండ్ల వాణి, శివకేసరిబాబు, రైతుబంధు అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఎఫ్‌సీఎస్ చైర్మన్ గుమ్ముల అంజయ్య, అడ్తి ఖరీదుల అధ్యక్షుడు చిక్కుల భూమయ్య, నాయకులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

జగిత్యాలరూరల్: ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తోందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన గంగపుత్ర సంఘ భవనానికి రూ.3 లక్షల నిధుల మంజూరు పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో మత్స్య సంపద ఎంతో అభివృద్ధి చెందడంతో మత్స్యకారులు ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. కార్యక్రమంలో రైతుబంధు మండల కన్వీనర్ నక్కల రవీందర్‌రెడ్డి, సర్పంచ్ బోనగిరి నారాయణ పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేయాలి

జగిత్యాల: తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని నవ్య బాలికల జూనియర్ కళాశాలలో స్వాగత వేడుకల్లో పాల్గొని మట్లాడారు. టీనేజీలో విద్యార్థులు తమను తాము కాపాడుకోవాలన్నారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ శివకేసారిబాబు, చైర్మన్ శ్రీపాద నరేశ్ పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధే ధ్యేయం

జగిత్యాల: జగిత్యాల పట్టణాభివృద్ధే ధ్యేయమని, గతంలో కంటే వందరెట్లు అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 11, 12 వార్డుల్లో పర్యటించారు. సీఎం కేసీఆర్ జగిత్యాల జిల్లా చేయడంతో పాటు, మెడికల్ కళాశాల, విద్యారంగం, రోడ్లు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ సమస్యలను పరిష్కరించాలని అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జిల్లా శాఖ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. పరిషత్ వారి బాధలు, అవసరాలు గుర్తించి సమస్యలను పరిష్కరించాలన్నారు.

వీల్‌చైర్ అందజేత

రాయికల్: మండలంలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన శ్రీరాముల రవీందర్‌గౌడ్ మూడేళ్లుగా పక్షవాతంతో బాధపడుతుండగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ శుక్రవారం రవీందర్‌గౌడ్ ఇంటికి వెళ్లి వీల్‌చైర్‌ను అందజేశారు. ఎమ్మెల్యే వెంట ఎంపీటీసీ మోర విజయలక్ష్మి, నాయకులు ఉన్నారు.

కుల వృత్తులకు చేయూత కోసమే బీసీబంధు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

• కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

కోరుట్ల: రాష్ట్రంలో కుల వృత్తులకు చేయూతనిచ్చేందుకే సీఎం కేసీఆర్ బీసీ బంధు పథకం ప్రవేశపెట్టి రూ.1లక్ష ఆర్థిక సహాయం అందిస్తున్నారని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. నియోజకవర్గంలో బీసీ బంధుకు ఎంపికైన లబ్ధిదారులకు శుక్రవారం కోరుట్ల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదటి విడతగా 300 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారని, ప్రతీ నెల 300 మంది లబ్ధిదారులకు అందిస్తామని తెలిపారు. పట్టణంలో ఇల్లు లేని పేదలందరికీ గృహలక్ష్మి లో ఎంపిక చేసి ఇంటి నిర్మాణం కోసం రూ.3 లక్షలు ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. స్థలం లేని వారిని గుర్తించి పట్టణ శివారులోని జంబి గద్దె వద్ద 75 గజాల ఇంటి స్థలం మంజూరు చేసి రూ. 3 లక్షల ఆర్థిక సహాయం కూడా అందిస్తామన్నారు. ఇంటి స్థలం కోసం ప్రజలు ఎవరికీ డబ్బులు ఇవ్వవద్దని దరఖాస్తు చేసుకుంటే అధికారులే వచ్చి విచారణ జరిపి స్థలం మంజూరు చేస్తారన్నారు. కార్యక్రమంలో జగిత్యాల అదనపు కలెక్టర్ దివాకర, మున్సిపల్ చైర్మన్లు అన్నం లావణ్య, రాణవేణి సుజాత, కోరుట్ల, మల్లాపూర్ జెడ్పీటీసీలు దారిశెట్టి లావణ్య, సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీలు తోట నారాయణ, మారు సాయిరెడ్డి, ఆర్డీవో రాజేశ్వర్, సర్పంచుల ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు వెంకట్రావు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

317 జీవో బాధిత ఉపాధ్యాయులకు అండగా పీఆర్టీయూ



సభ్యత్వం చేయిస్తున్న పీఆర్టీయూ నాయకులు

మల్లాపూర్: 317 జీవోతో నష్టపోయిన ఉపాధ్యాయులకు పీఆర్టీయూ అండగా నిలుస్తుందని, వారిని సొంత జిల్లాలకు తీసుకువచ్చే బాధ్యతను పీఆర్టీయూనే తీసుకుంటుందని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపెల్లి ఆనంద్‌రావు అన్నారు. శుక్రవారం మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు వాల్గొండ, పాతదాంరాజుపల్లి, కొత్తదాంరాజుపల్లి, ఒబులాపూర్, మొగిలిపేట, నడికుడ, రాఘవపేట గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో పీఆర్టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసమే పీఆర్టీయూ ఉద్యమిస్తుందని అన్నారు. 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులను 2024 మార్చి తర్వాత రిటైర్ అయిన ఉపాధ్యాయుల ఖాళీలతో పాటు, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయుల ఖాళీలలో భర్తీ చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. సీపీఎస్ పెన్షన్ విధానం రద్దు చేయడమే లక్ష్యంగా పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర కార్యదర్శి లక్కిడి శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జక్కుల నవీన్‌కుమార్, మండల బాధ్యులు చంద్రప్రకాశ్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఉప కేంద్రాలకు భూమిపూజ

కోరుట్ల రూరల్: పట్టణంలోని కల్లూర్ రోడ్, ఏసోబుని గుట్ట, గంగంపేటలో రూ.20 లక్షల చొప్పున ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణానికి ఎమ్మెల్యే విద్యాసాగర రావు శుక్రవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, హెల్త్ సూపర్‌వైజర్ ధనుంజయ, కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పారదర్శకంగా గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక



లబ్ధిదారుల వివరాలు సేకరిస్తున్న అధికారులు

జగిత్యాలరూరల్: గృహలక్ష్మి లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేస్తామని సూపరింటెండెంట్ గంగాధర్ అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం అనంతారంలో గృహలక్ష్మి దరఖాస్తుదారుల ఇంటింటికీ తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను పరిశీలన అనంతరం ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ జంగ జలేందర్, ఎంపీటీసీ ఊరడి జమున పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలన

మెట్‌పల్లి: గృహలక్ష్మి దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. మెట్‌పల్లి మున్సిపాలిటీతో పాటు మండలంలో మొత్తం 1924 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో అర్హులను గుర్తించడానికి మున్సిపల్, పంచాయతీ సిబ్బంది దరఖాస్తుదారుల వద్ద వివరాలను పరిశీలించారు.

19వ తేదీలోపు అన్ని గ్రామాల్లో సర్వే

రాయికల్: మండలంలో గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకున్న గ్రామాల్లో 19వ తేదీలోపు సర్వే నిర్వహిస్తామని ఎంపీడీవో సంతోష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, కారోబార్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. సర్వే కోసం వచ్చిన టీంకు సహకరించాలని కోరారు. లబ్ధిదారుల ఆధార్‌కార్డు, ఆహారభద్రత కార్డు, బ్యాంక్ అకౌంట్, ధ్రువీకరణ పత్రాలతో సిద్ధంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఖయ్యూం, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

'నిరుపేదలను మోసం చేస్తున్న ప్రభుత్వం'

కోరుట్ల: గృహల క్ష్మి పథకం పేరుతో పేద ప్రజలను ప్రభుత్వం మోసం చేస్తోందని జిల్లా కాంగ్రెస్ బీసి సెల్ అధ్యక్షుడు గడ్డం వెంకటేశ్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.దరఖాస్తు కోసం మూడు రోజులే టైం ఇవ్వటంతో అర్హులు పూర్తిగా దరఖాస్తు చేసుకోలేక పోయారన్నారు. ప్రభుత్వం ఆన్ లైన్ ధరఖాస్తు కాకుండా ఆఫ్ లైన్ విధానం సరికాదన్నారు. ప్రభుత్వం మరోమారు దరఖాస్తులకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

'నిబంధనల పేరిట ఇబ్బందులు సరికాదు'

కథలాపూర్: గృహలక్ష్మి పథకానికి కొత్త నిబంధనలు పెట్టి ప్రజలను ఇబ్బందిపెట్టడం సరికాదని కాంగ్రెస్ పార్టీ కథలాపూర్ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని కలిగోటలో కాంగ్రెస్ నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఐదేళ్లలో రేషన్‌కార్డులు సరిగా ఇవ్వని ప్రభుత్వం, రేషన్ కార్డు ఉన్నవారి దరఖాస్తులు స్వీకరించడం దారుణమన్నారు. అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మీ నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

దరఖాస్తు గడువు పెంచాలి

పెగడపల్లి: గృహలక్ష్మి పథకం దరఖాస్తుల స్వీకరణ గడువును మరో వారం రోజులు పెంచాలని మండల బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అధ్యక్షులు గంగుల కొమురెల్లి, బుర్ర రాములుగౌడ్ శుక్రవారం వేర్వేరు ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. దరఖాస్తుల స్వీకరించేందుకు మూడు రోజులే గడువు ఇవ్వడంతో అనేక మంది దరఖాస్తు చేసుకోలేక పోయారని పేర్కొన్నారు. మరోవారం రోజులు గడువు పెంచి దరఖాస్తులు స్వీకరించి అర్హులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

రేషన్ డీలర్ల కమీషన్ పెంచడం హర్షణీయం



క్షీరాభిషేకం చేస్తున్న రేషన్‌డీలర్లు

మల్లాపూర్: రేషన్ డీలర్ల కమీషన్ రూ.500 పెంచడం పట్ల హర్షణీయమని రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం చంద్రప్రకాశ్ అన్నారు. శుక్రవారం మల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట రేషన్ డీలర్లు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అన్నివర్గాలకు సమప్రాధాన్యతనిస్తు రాష్ట్రాభివృద్ధికి ఏనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల ప్రధాన కార్యదర్శి గమిని గంగాధర్, ఉపాధ్యక్షురాలు గుగ్లావత్ విజయ, జిల్లా ఉపాధ్యక్షుడు మహిపాల్, డీలర్లు పాల్గొన్నారు.

'చలో కోరుట్ల' విజయవంతం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న పద్మశాలీ నాయకులు

పెగడపల్లి: హక్కుల సాధనకు పద్మశాలీలు కలిసికట్టుగా పోరాటం చేయాలని మండల పద్మశాలీ సేవాసంఘం నాయకులు పేర్కొన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలోని సంఘం భవనంలో మండల పద్మశాలీలు శుక్రవారం సమావేశమై పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలీలకు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. కోరుట్ల యుద్ధభేరి సభకు పద్మశాలీలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు గాజుల గంగమల్లేశం, నాయకులు కృష్ణహరి, భూమయ్య, మల్లేశం, సత్తయ్య, గంగాధర్, గోపి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

విద్యార్థులకు ఎంఈవో అభినందన

వెల్గటూర్: ఈ నెల 6న సిద్దిపేటలో నిర్వహించిన హాఫ్ మారథాన్ ఫస్ట్ ఎడిషన్ రన్‌లో పాల్గొన్న వెల్గటూర్ జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులను శుక్రవారం ఎంఈవో బత్తుల భూమయ్య అభినందించారు. మారథాన్‌లో విద్యార్థులు సంజయ్, అజయ్, ఆదిత్య, చరణ్, వంశీ, సిద్దార్థ, కీర్తిచంద్ర, జెడ్పీ హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజమల్లయ్య, ఉపాధ్యాయులు కొండల్‌రెడ్డి, శ్రీనివాస్, లచ్చయ్య పాల్గొనగా వారిని అభినందించారు. ప్రతినిత్యం అందరూ పరుగు సాధన చేయాలని, ఆరోగ్యవంతమైన సమాజం పరుగుతోనే సాధ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం పద్మలత, పీడీ బూట్ల రాజమల్లయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలలో మాక్ పోలింగ్

గొల్లపల్లి : మండలంలోని రాఘవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. నామినేషన్లు సమర్పించడం, ప్రచారం నిర్వహించడం లాంటి కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం శేషాచలపతి మాట్లాడుతూ ఈ నమూనా ఎన్నికల ద్వారా విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియ గురించి అవగాహన పెరగడమే కాకుండా, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్, సోషల్ ఉపాధ్యాయుడు జక్కుల రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టడం అందరి బాధ్యత

సారంగాపూర్: బాల్య వివాహాలను అరికట్టడం అందరి బాధ్యత అని చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రతినిధులు, ఉపాధ్యాయులు అన్నారు. శుక్రవారం మండలంలోని పెంబట్ల- కోనాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చైల్డ్‌లైన్ 1098 సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, లైంగిక వేధింపులు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం మచ్చ శంకర్, 1098 ప్రతినిధులు మధుసూదన్, అన్నపూర్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రైవేట్ హాస్పిటల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ కార్యవర్గం

మెట్‌పల్లి: పట్టణ ప్రైవేట్ హాస్పిటల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బెజ్జారపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా రమేశ్, శ్రావణ్, ప్రధాన కార్యదర్శిగా క్రాంతికుమార్, జాయింట్ సెక్రటరీగా రాము, కోశాధికారిగా ఓంకార్‌ను ఎన్నుకున్నారు.

ఏబీవీపీ నగర కార్యదర్శిగా హరీశ్

రాయికల్: ఏబీవీపీ రాయికల్ పట్టణ కార్యదర్శిగా బన్న హరీశ్‌ను నియమించినట్లు జిల్లా కన్వీనర్ రాపాక సాయి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ ఏబీవీపీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస, కల్లెడ 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని పొలాస, కల్లెడ సబ్‌స్టేషన్ పరిధిలోని పొలాస, గుల్లపేట, అనంతారం, గుత్రాజ్‌పల్లి, తక్కళ్లపల్లి, సంగంపల్లి, సోమన్‌పల్లి, హబ్సీపూర్ గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఏఈ సుందర్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం, గోధూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరాఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సతీశ్ శుక్రవారం తెలిపారు.

మల్యాల: మండలంలోని మల్యాల, తక్కళ్లపల్లి, మద్దుట్ల సబ్‌స్టేషన్లలో పరిధిలోని గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ కొమ్ము కమలేశ్వర్, వి.శ్రీనివాస్ తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం



జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి మోడల్ స్కూల్‌లో ఇంగ్లిష్ బోధించేందుకు గంటల ప్రాతిపదికన ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నాగ సుధారాణి తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు ఎంఏ ఇంగ్లిష్ బీఈడీ పూర్తి చేసి ఉండాలని, ఆసక్తి గల అభ్యర్థులు తమ అర్హత పత్రాలతో ఈ నెల 14న ఉదయం 10 గంటలకు పాఠశాలకు వచ్చి డెమో ఇవ్వాలని పేర్కొన్నారు.

కథలాపూర్ మోడల్ స్కూల్ లో..

కథలాపూర్: కథలాపూర్ మోడల్‌స్కూల్‌లో ఇంగ్లిష్ సబ్జెక్ట్ టీచర్ పోస్టు ఖాళీగా ఉందని, అవర్ బేస్డ్ టీచర్‌గా పనిచేయడానికి ఆసక్తిగల వారు ఈనెల 16లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నరేశ్ తెలిపారు. ఇంగ్లిష్ సబ్జెక్టులో డిగ్రీ, బీఎడ్ పూర్తయి, టెట్‌లో క్వాలీఫై అయినవారు అర్హులని పేర్కొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు



బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్న మున్సిపల్ సిబ్బంది

ధర్మపురి: పట్టణంలోని 11వ, వార్డులో శుక్రవారం పారిశుధ్య పనులను ముమ్మరం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రెయినేజీల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి నీరు నిల్వ ఉన్న చోట నీటిని తొలగించారు. కుండీల్లో, కూలర్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించి స్ప్రే చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రామన్న, కౌన్సిలర్ జక్కు పద్మ, కో ఆప్షన్ సభ్యుడు అప్పాల వసంత్, కమిషనర్ రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

✱ పోస్టర్ ఆవిష్కరణ

వెల్గటూర్: డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రజతోత్సవ మహాసభలను విజయవంతం చేయాలని డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించిన ఆయన అక్టోబర్‌లో మహబూబ్‌నగర్‌లో జరిగే డీటీఎఫ్ మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. జిల్లా ఉపాధ్యక్షులు నీలం సంపత్ మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న అన్ని ఏరియర్ బిల్లులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ విడుదల చేపట్టాలని, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ ప్రవేశపెట్టాలని కోరారు. కార్యక్రమంలో సురేందర్, స్వామి, సాగర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

✱ బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్

కథలాపూర్: బీమారం తహసీల్దార్‌గా రవికిరణ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ ఎం.డీ యూసుఫ్ ఎన్నికల బదిలీల్లో ఇతర జోన్‌కు వెళ్లారు. దీంతో ఇబ్రహీంపట్నం తహసీల్దార్‌గా పనిచేస్తున్న రవికిరణ్‌ను బీమారం మండలానికి బదిలీపై వచ్చారు. ఈ మేరకు శుక్రవారం బాధ్యతలు స్వీకరించి అధికారులను పరిచయం చేసుకున్నారు.

✱ తహసీల్దార్‌కు సన్మానం

మల్లాపూర్:మండల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన లకావత్ వీర్‌సింగ్‌ను శుక్రవారం బంజార లంబాడా నాయకులు, రేషన్ డీలర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వీర్ సింగ్ మాట్లాడుతు మండల ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ శ్రావణి, ఆర్ఐలు రాజేశ్, సురేశ్, లంబాడా ఐక్యవేదిక మండల అధ్యక్షుడు జాటోతు రాజేష్‌నాయక్, బంజార నాయకులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

✱ బీమా చెక్కు అందజేత

కథలాపూర్: మండలంలోని గంభీర్‌పూర్ గ్రామానికి చెందిన పొక్కిలి భూమక్కకు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వారి బీమా చెక్కును శుక్రవారం అందించారు. తాండ్య్రాల గ్రామానికి చెందిన పొక్కిలి రమేశ్ అనారోగ్యంతో మూడు నెలల క్రితం మృతిచెందారు. రమేశ్‌కు బ్యాంక్ ఖాతా ఉండి పీఎం బీజేవై బీమా ఉంది. దీంతో మృతుడి తల్లి భూమక్కకు రూ.2 లక్షల బీమా చెక్కును అందించారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ రాజు, సర్పంచ్ పోతు సింధూజ, చారి పాల్గొన్నారు.

✱ తపాలా శాఖ ఆధ్వర్యంలో 'ఇంటింటికీ జాతీయ పతాకం'

మెట్‌పల్లి: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తపాలా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో 'హర్ ఘర్ తిరంగా' నినాదంతో ఇంటింటికీ జాతీయ పతాకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సిబ్బంది పుర వీధుల గుండా జాతీయ పతాకాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులను కలిసి జెండాలను అందజేశారు. కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ నగేశ్, సిబ్బంది అంజయ్య, ఫారూఖ్, రాజశేఖర్, నాగరాజు, రవితేజ, అరుణ్, లక్ష్మణ్ తదితరులున్నారు.

✱ విక్రయదారుల సమస్యలు పరిష్కరించాలి

ధర్మపురి: కూరగాయల విక్రయ దారుల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు గజ్జెల స్వామి డిమాండ్ చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో విక్రయదారులు శుక్రవారం ఆందోళన చేపట్టగా, గజ్జెల స్వామి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విక్రయదారులు కూరగాయలు అమ్ముకునేందుకు అనుకూలంగా నిర్మించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టరేట్ ధర్నా చేపడుతామని హెచ్చరించారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
జగిత్యాల: రాజమల్లేశ్ - 9392460005
ధర్మపురి: వెంకటేష్ - 8008019205
కోరుట్ల: సురేశ్ - 7997958210
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జగిత్యాల జిల్లా:
9951602934, 9000308905
Office mail : knrjagati@gmail.com